క్లుప్తంగా

పదవీ విరమణ ఉద్యోగికి సత్కారం



మూర్తిని సత్కరించిన హాల్‌షాప్ డిపార్ట్‌మెంట్ మేనేజర్లు

మల్కాపురం : హిందుస్తాన్ షిప్‌యార్డ్ హాల్ షాప్ డిపార్ట్‌మెంట్‌లో విధులు నిర్వహించి మంగళవారం పదవీ విరమణ పొందిన మూర్తిని డిపార్ట్‌మెంట్ సీనియర్ మేనేజర్ రఘుతో పాటు పలువురు కార్మికులు, సూపర్ వైజర్లు ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా రఘుతో పాటు మేనేజర్ ప్రకాష్ మాట్లాడుతూ మూర్తి సేవలను కొనియాడారు.

ఆనంద్‌కుమార్ విజయానికి కృషి



ఆనంద్‌కుమార్‌ను సత్కరిస్తున్న యాత సంఘం ప్రతినిధులు

మల్కాపురం: వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదారి ఆనంద్‌కుమార్‌ను ఉత్తరాంధ్ర యాత సంక్షేమ సాంస్కృతిక సేవా సంఘం ప్రతినిధులు మంగళవారం మర్యదపూర్వకంగా కలిశారు. నక్కవానిపాలెం పార్టీ క్యాంప్ కార్యాలయంలో ఆనంద్‌ను వీరంతా కలిశారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి తామంతా చిత్తశుద్ధితో కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆదారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉత్తరాంధ్ర యాత సంక్షేమ సాంస్కృతిక సేవా సంఘం అధ్యక్షుడు పిల్లి నూకరాజు, సంఘం ఉపాధ్యక్షుడు పెంకి మారేషు, యలమంచిలి నియోజకవర్గ కన్వీనర్, అనకాపల్లి జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు దొడ్డి వెంకటేష్, యాత సేవా సంఘం మండల అధ్యక్షుడు సిమ్మ గోవింద్, కర్రి బాలు, పట్నాల పెంటారావు తదితరులు పాల్గొన్నారు.

అమలు కాని హామీలను నమ్మవద్దు

- టీడీపీ నాయకుల మాయలో పడొద్దు
- డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్



ప్రచారం చేస్తున్న శ్రీధర్, అల్లా కృష్ణ

విశాఖ విద్య: ఓటమి భయంతో అమలు కాని హామీలతో ప్రజలను మభ్యపెట్టేందుకు టీడీపీ నాయకులు ప్రయత్నిస్తున్నారని, వారి మాయలో పడితే సంక్షేమ పథకాలకు కోత తప్పదని గుర్తించాలని డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, విశాఖ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లా కృష్ణ అన్నారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు ఆదారి ఆనంద్ కుమార్, బొత్స ఝాన్సీ గెలుపు కోరుతూ నియోజకవర్గంలోని 52వ వార్డు మద్రిపాలెం, వుడా లేవుట్, శివ శివానీ స్కూల్ ఏరియాల్లో మంగళవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాలనీల్లో ఇంటింటికీ వెళ్లి ఎమ్మెల్యేగా ఆదారి ఆనంద్‌కుమార్, ఎంపీగా బొత్స ఝాన్సీలను గెలిపించాలని కోరారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి మేనిఫెస్టో అంతా మాయాజాలమేనన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి 2019 ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతీ హామీ అమలు చేసి, ప్రతీ గడపకూ సంక్షేమ పథకాలను అందించిన విషయాన్ని గుర్తించాలన్నారు. జగన్‌మోహన్ రెడ్డి ఆశీస్సులతో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్తగా ఆదారి ఆనంద్ కుమార్ రాజకీయాలకు అతీతంగా ఎన్నో సేవా కార్యక్రమాలతో ప్రజాభిమానం చూరగొన్నారన్నారు. అలాంటి వ్యక్తి ఎమ్మెల్యేగా ఉంటే, ఎంత మేలు జరుగుతుందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో 52వ వార్డు పార్టీ నాయకుడు జియ్యాని మారుతీ, జియ్యాని విజయ్, జీ. రామకృష్ణ, మహిళా నాయకురాలు శ్రీదేవి వర్మ, మద్రిపాలెం వుడాలే అవుట్ కాలనీ అసోసియేషన్ కార్యదర్శి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



వృద్ధురాలితో మాట్లాడుతున్న ఆనంద్‌కుమార్



నాగేంద్ర కాలనీలో ఓట్లు అభ్యర్థిస్తున్న ఆదారి ఆనంద్‌కుమార్



చిన్నారితో ఆనంద్

మీ అభిమానం,ప్రేమను గుండెల్లో పెట్టుకుంటా

ఎన్నికల ప్రచారంలా సాగడం లేదు... అభిమానులను, ఆత్మీయులను కలుస్తున్నట్టు ఉంది..ప్రజలంతా ఓ అన్నలా..తమ్ముడిలా..కొడుకుగా అక్కున చేర్చుకుంటున్నారు. నాపై వారు కురిపిస్తున్న ప్రేమాభిమానాలు చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది. ఏమిచ్చి వారి రుణం తీర్చుకోగలను..వారి సేవ చేయడమే తప్ప..అంటూ వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదారి ఆనంద్‌కుమార్ పేర్కొన్నారు. మండుటెండలో సైతం ఆదారి ఆనంద్‌కుమార్ ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు.



గుమ్మడికాయలతో దిష్టి తీస్తున్న మహిళలు

- ఎన్నికల ప్రచారానికి వస్తున్నట్టు లేదు.. అభిమానులు..ఆత్మీయులను కలుస్తున్నట్టు ఉంది
- విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదారి ఆనంద్ కుమార్
- 89వ వార్డులో ప్రచారానికి అనూహ్య స్పందన
- అడుగడుగునా బ్రహ్మరథం పట్టిన ప్రజలు

గోపాలపట్నం : జీవీఎంసీ 89వ వార్డు నాగేంద్ర కాలనీలో వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదారి ఆనంద్‌కుమార్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు వీధుల్లో ప్రజలను కలిశారు. ఎక్కడికి వెళ్లినా ఆదారిని ప్రజలంతా ఘనంగా స్వాగతించారు. తమ అభిమానాన్ని చాటుకున్నారు. స్థానికంగా ఉన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. ఎన్నికల తరువాత ఇక్కడి సమస్యలు వెటనే పరిష్కరిస్తానని ఆదారి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారిని ఆదుకున్నానని, చాలా మందికి అన్ని రకాలుగా సేవలందించానని గుర్తు చేశారు. నిత్యం ప్రజల్లో ఉంటూ సమస్యలు పరిష్కరించానన్నారు. వార్డులో పట్టణ ఆరోగ్య కేంద్రం నిర్మించామని, కమ్యూనిటీ హాళ్లు నిర్మించామని తెలిపారు. ముస్లిం సోదరులకు ప్రత్యేకంగా కమ్యూనిటీ హాలు కట్టించామని తెలిపారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు. సంక్షేమ పథకాలు అందరికీ అందే విధంగా సచివాలయాలు, వలంటీర్ వ్యవస్థలు ఏర్పాటు చేశారని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలు జలగల్లా ఎలా రక్తాన్ని పీల్చాయో ఇప్పటికీ ఎవరూ మర్చిపోలేకపోతున్నారని చెప్పారు. మోసగాళ్లంతా కూటమిగా ఏర్పడి అమలు కానీ హామీలను వారి మేనిఫెస్టోలో పొందుపరిచారని విమర్శించారు. అమలు చేయలేని వారి హామీలను నమ్మవద్దని కోరారు. చెప్పింది చేసే నాయకుడు, మాట ఇచ్చి నిలబెట్టుకున్న నేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. ఎమ్మెల్యేగా తాను, ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

అడుగడుగునా అభిమానం వెల్లువ

నాగేంద్ర కాలనీలో ఆదారి ఆనంద్‌కుమార్ అడుగడుగునా ఘనస్వాగతం లభించింది. ప్రతీ ఇంటికి వెళ్లి వృద్ధులతో పిల్లతో ఆప్యాయంగా మాట్లాడుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు అయితంశెట్టి రేణుకా గోపాలకృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ ఆళ్ల పైడిరాజు, డీకే ఫౌండేషన్ వ్యవస్థాపకుడు దొడ్డి కిరణ్, వైఎస్సార్ సీపీ నగర కార్యదర్శి మళ్ల శ్రీనివారావు, మాజీ కార్పొరేటర్ అయితంశెట్టి కోటేశ్వరరావు, బూత్ కన్వీనర్లు, గృహ సారథులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

టీడీపీ దిష్టి తగలకూడదని..

నాగేంద్ర కాలనీలో 9 గుమ్మడి కాలతో స్థానిక మహిళలు ఆదారి ఆనంద్‌కుమార్ దిష్టి తీశారు. ఆదారి ఆనంద్ అన్నకు వస్తున్న ఆదరణ చూడలేక కూటమి నేతలు ఏడుపు తగలకుండా దిష్టి తీస్తున్నట్టు మహిళలు పేర్కొన్నారు. ఆనంద్ అన్న పశ్చిమ నియోజకవర్గానికి సేవ చేసేందుకు వచ్చారని, ఆయన చేస్తున్న సేవలకు ప్రజలు మద్దతు ఉండడంతో తెలుగుదేశం పార్టీలో భయం పట్టుకుందని వారి దిష్టి తగలకుండా ఉండేందుకు 9 గుమ్మడి కాలతో దిష్టి తీశామని మహిళలు స్పష్టం చేశారు.

చిన్నారులతో కాసేపు..

ప్రచారంలో భాగంగా ఆదారి ఆనంద్‌కుమార్ కాసేపు చిన్నారులతో ముచ్చటించారు. జగన్ మావయ్య వల్ల మా చదువులకు ఎటువంటి ఇబ్బందులు లేవని, పుస్తకాలు, యూనిఫారాలు, షూలు, మధ్యాహ్నం భోజనం సక్రమంగా అందుతున్నాయని చిన్నారులు తెలిపారు. అలాగే మా పాఠశాలలు ఎంతో బాగున్నాయి..నాడు-నేడులో ఎన్నో సౌకర్యాలు కల్పించారు. జగన్ మావయ్య ముఖ్యమంత్రిగా ఉంటేనే మాకు మేలు జరుగుతుందని విద్యార్థులు అనడంతో ఆదారి ఆనంద్ ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆదారి ఆనంద్‌కు బెస్టాఫ్ లక్ చెబుతూ తయారుచేసిన గ్రీటింగ్ కార్డులను విద్యార్థులు అందజేశారు.

షిప్‌యార్డ్ ఉద్యోగికి ఘన సత్కారం



ఉద్యోగి నరసింగరావుకు జ్ఞాపికతో సత్కరిస్తున్న షిప్‌యార్డ్ ప్రతినిధులు

సింధియా : షిప్‌యార్డ్ ఎల్అండ్ఎమ్ సిరీస్ ఉద్యోగి కె.నరసింగరావుకు ఉద్యోగ విరమణ సందర్భంగా మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో సంస్థ ఆవరణలోని హంసధ్వనిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు. సంస్థ జీఎమ్(హెచ్ఆర్), డీజీఎమ్(హెచ్ఆర్), గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి పైలా శ్రీరామమూర్తి సమక్షంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో డైరెక్టర్ ఫైనాన్స్ ఎస్.వి.రాంబాబు చేతులమీదుగా మొట్టమొదటి సారిగా ఎల్అండ్ఎం సిరీస్ ఉద్యోగి అయిన కె.నరసింగరావుకు ఉద్యోగ విరమణ బహుమతిగా వెండి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఫైనాన్స్ ఎస్.వి.రాంబాబు, గుర్తింపు యూనియన్ నాయకులు, తోటి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

'ఓటే ఆయుధం..ఓటే భవిష్యత్తు' పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఆదారి ఆనంద్‌కుమార్

మల్కాపురం : ఓటు ఓ ఆయుధం, ప్రతి ఒక్కరూ తమ తమ ఓటును సద్వినియోగపరుచుకోవాలని వైఎస్సార్‌సీపీ పశ్చిమన ఎమ్మెల్యే అభ్యర్థి ఆదారి ఆనంధ్‌కుమార్ అన్నారు. పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా పేరిట ఓటుపై అవగాహన కలిగించే పోస్టర్‌ను ముద్రించారు. ఈ పోస్టర్‌ను మంగళవారం ఆదారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఓటుకు దేశ చరిత్రను మార్చే శక్తి ఉందన్నారు. కార్యక్రమంలో సీఆర్ఎస్ఐ జాతీయ సెక్రటరీ జనరల్ డాక్టర్ పీఎల్‌కే మూర్తి, జాతీయ ఉపాధ్యక్షుడు (సౌత్)యు.ఎస్.వి.శర్మ, బి.విజయప్రసాద్, 60వ వార్డు కార్పొరేటర్ పి.వి. సురేష్, మండల క్లస్టర్ అధ్యక్షుడు కలిదిండి బద్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

అందరికీ అండగా ఉంటా



మాట్లాడుతున్న ఆదారి ఆనంద్‌కుమార్

- ఏ సమస్య ఉన్నా సంప్రదించండి
- కార్యకర్తలకు భరోసా ఇచ్చిన వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదారి ఆనంద్ కుమార్

మల్కాపురం : ఎన్నికలు దగ్గరపడుతున్నాయి. అంతా సమష్టిగా శ్రమించాల్సిన అవసరం ఉంది.. వచ్చేది మన ప్రభుత్వమే అందరి జీవితాల్లో ఆనందాలు నింపే రోజులు మళ్లీ రానున్నాయని వైఎస్సార్ సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదారి ఆనంద్‌కుమార్ కార్యకర్తలకు సూచించారు. 63వ వార్డు ప్రాంత నాయకులు, కార్యకర్తలతో మంగళవారం ఆయన సమావేశమయ్యారు. వార్డు ఇన్‌చార్జ్ పిలక రామ్మోహన్‌రెడ్డి (రాము), వార్డు పార్టీ అధ్యక్షుడు సామాదుల సురేష్‌ల ఆధ్వర్యంలో మండల క్లస్టర్-1 అధ్యక్షుడు కలిదిండి బద్రినాథ్ పర్యవేక్షణలో జరిగిన ఈ సమావేశానికి ఆదారి ఆనంద్‌కుమార్ అతిథిగా పాల్గొని మాట్లాడుతూ జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరాయని, వారంతా వైఎస్సార్‌సీపీకి జై కొడుతున్నారని, మనమంతా ఇంటింటికీ వెళ్లి ప్రతి ఒక్కర్నీ పలకరించాలన్నారు. ప్రజలతో మమేకమైతేనే గుర్తింపు వస్తుందన్న విషయం ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. తన విజయానికి కార్యకర్తలు,గృహసారథులు, సచివాలయాల కన్వీనర్లు కీలకంగా వ్యవహరించాల్సి ఉందన్నారు. రోజూ తమ తమ పరిధిలో డోర్ టూ డోర్ ప్రచారాలను సాగించాలని సూచన చేశారు. ఈ 12 రోజులు మీరు ఎంత శ్రమిస్తే ఫలితాలు అంత బాగుంటాయన్నారు. వార్డులో ఏ సమస్య ఉన్న తాను అండగా నిలుస్తానని, ఏ కార్యకర్తకు కష్టం వచ్చినా తనను నేరుగా సంప్రదించాలన్నారు. కూటమి మేనిఫెస్టో భూటకమని తేలిపోయిందన్నారు. కార్యక్రమంలో పశ్చిమ ఎన్నికల పరిశీలికులు పీలా ఉమారాణి, మండల క్లస్టర్ అధ్యక్షుడు బద్రినాథ్, 63వ వార్డు ప్రాంత నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రైవేటీకరణతో కార్మిక కుటుంబాలకు భరోసా కరవు



దీక్షలో పాల్గొన్న పోరాట కమిటీ నాయకులు

కూర్మన్నపాలెం: దేశంలోని ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ కార్మిక కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం భరోసా లేకుండా చేస్తోందని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు విమర్శించారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉక్కు పరిరక్షణ, పోరాట కమిటీ ఆధ్వర్యంలో కూర్మన్నపాలెం కూడలిలో చేపట్టిన రిలే దీక్షల్లో 1174వ రోజు, మంగళవారం సంస్థలోని పలు విభాగాల కార్మికులు, ఉక్కు నిర్వాసితులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ కార్మిక కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం ఉక్కు ప్రైవేటీకరణ అంశాన్ని వెనక్కి తీసుకోవాలని, పరిశ్రమను ప్రభుత్వరంగ సంస్థగానే కొనసాగిస్తున్నట్లు ప్రకటించాలని కోరారు. పోరాట కమిటీ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

జోరుగా ఎన్నికల ప్రచారం



59వ వార్డులో ఓటు అభ్యర్థిస్తున్న పుర్రె సురేష్‌యాదవ్



61వ వార్డులో ఓటు అభ్యర్థిస్తున్న యలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి

మల్కాపురం : పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతోనే సాధ్యమని ఆ పార్టీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదారి ఆనంద్‌కుమార్ సోదరి, యలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ పీలా రమాకుమారి అన్నారు. 61వ వార్డు పరిధి గాంధీజీవీధి, రెడ్డివీధి ప్రాంతాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. వార్డు కార్పొరేటర్ కొణతాల సుధ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రమాకుమారి పాల్గొని ఆయా ప్రాంతాల్లో డోర్ టూ డోర్ వెళ్లి ఆదారి ఆనంధ్ గెలుపు కోరుతూ ప్రచారాన్ని చేశారు. ఆమె మాట్లాడుతూ ఆనంధ్ అంటే అభివృద్ధి, అభివృద్ధి అంటే ఆనంధ్ అని వివరించారు. ఏ అధికారం లేకున్న పశ్చిమలో సుమారు రూ.220 కోట్లతో వివిధ అభివృద్ధి పనులను మీ ఆనంద్ అన్న చేయించాడంటే అదే మీరంతా కలిసి ఆయనను ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే ఇంకెంత అభివృద్ధి చేస్తారో గమనించాలన్నారు. ఓటర్లు ఆలోచనతో మెలగాలని, మాయ మాటలు చెప్పటం ఆనంధ్‌కు చేతగాదన్నారు. మాట ఇస్తే ఆ మాట నెలబెట్టుకునే తత్వం ఆదారి ఆనంద్‌కుమార్‌దని అన్నారు. వచ్చే ఎన్నికల్లో విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ , పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదారి ఆనంద్‌కుమార్‌లను భారీ మోజార్టీతో గెలిపించాలని అభ్యర్థించిరు. కార్యక్రమంలో కార్పొరేటర్ కొణతాల సుధ, వార్డు పార్టీ అధ్యక్షుడు కేబుల్ వాసు, నాయకులు మంగ, బాలు, ఈగలపాటి రమణ, బూసి అప్పలరెడ్డి, నూకరెడ్డి పాల్గొన్నారు. అలాగే 59వ వార్డు కార్పొరేటర్ పుర్రె పూర్ణశ్రీయాదవ్ ఆధ్వర్యంలో ఇండ్రస్ట్రియల్ ఏరియా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు పుర్రె సురేష్‌యాదవ్, నాయకులు ఖాన్, సంపత్ తదితరులు వార్డు పరిధి ములగాడ హౌసింగ్ కాలనీ వద్ద డోర్ టూ డోర్ ప్రచారాన్ని నిర్వహించారు.

'పశ్చిమలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగరడం ఖాయం'



పాతగోపాలపట్నంలో ప్రచారం చేస్తున్న బెహరా భాస్కరరావు

గోపాలపట్నం: పశ్చిమ నియోజకవర్గంలో మార్పు తప్పదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బెహరా భాస్కరరావు అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన గణబాబు తాను చెప్పుకోవడానికి ఒక్క మంచి పనీ చేయలేదని విమర్శించారు. కేవలం 18 నెలలు పాటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తగా పని చేసిన ఆనంద్ కుమార్ నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేశారన్నారు. ఈ ఎన్నికల్లో టీడీపీకి ఓటమి ఖాయమని, ఎగిరేది వైఎస్సార్‌సీపీ జెండానేనని బెహరా స్పష్టం చేశారు. 91వ వార్డులో లక్ష్మీనగర్, రామకృష్ణానగర్, పాతగోపాలపట్నం ప్రాంతాల్లో ఆయన మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదారి ఆనంద్‌కుమార్‌ను, ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా భావించిన ముఖ్యమంత్రి ఇంతవరకు మరొకరులేరన్నారు. 99శాతం హామీలను అమలు చేసిన ముఖ్యమంత్రులూ లేరన్నారు. అలాంటి పేదల పక్షాన నిలబడిన ముఖ్యమంత్రిని మళ్లీ మనం గెలిపించుకోవాలన్నారు. సంక్షేమ పథకాలు అందుకున్నావారంతా జగన్‌మోహన్ రెడ్డికి అభిమానులేనని తెలిపారు. వారంతా తమతమ ప్రాంతాల్లో ప్రచారం చేయాలన్నారు. కూటమి మోసగాళ్లు రాష్ట్ర బడ్జెట్‌కు మించిన హామీలు ఇచ్చారన్నారు. గతంలో మాదిరిగా మళ్లీ మోసగించేందుకు సిద్ధమయ్యారని విమర్శించారు. ప్రజలు వారి మాటలను నమ్మవద్దని, కష్టాలు కొనితెచ్చుకోవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గుణిశెట్టి శ్రీనవవాసరావు, 92వ వార్డు అధ్యక్షుడు అప్పలస్వామి నాయుడు, కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

జగన్ పాలనలోనే పేదలకు మేలు

సింధియా : పేదలకు మేలు జరిగేలా పాలన అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని 62వ వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం 62వ వార్డు పరిధిలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో లక్ష్మణరావు పాల్గొని ఇంటింటికి వెళ్లి వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదారి ఆనంద్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. విశాఖ ఎంపీగా పోటీ చేస్తున్న బొత్స ఝాన్సీని ఆశీర్వదించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు భీశెట్టి గణేష్, నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, పోలింగ్‌బూత్ సభ్యులు పాల్గొన్నారు.



62వ వార్డులో ప్రచారం చేస్తున్న వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు



40వ వార్డులో ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

40వ వార్డులో.... : రాష్ట్రం సుభిక్షంగా ఉండాలన్నా, సంక్షేమ పథకాలను కొనసాగాలన్నా ఫ్యాను గుర్తుపై ఓటు వేసి, పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదారి ఆనంద్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని 40వ వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు ప్రజలకు కోరారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం 40వ వార్డు పరిధిలోని ఏకేసీకాలనీ, రాజీవ్‌నగర్ కాలనీ, షిప్‌యార్డ్‌కాలనీ, సింధియాన్యూకాలనీ ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.

న్యాయమూర్తి ప్రేమలతకు సత్కారం



న్యాయమూర్తి ప్రేమలతను సత్కరిస్తున్న న్యాయమూర్తులు, న్యాయవాదులు

గాజువాక : గాజువాక కోర్టు నుంచి విజయనగరం జిల్లా చీపురుపల్లి కోర్టుకు బదిలీ అయిన జూనియర్ సివిల్ జడ్జి వై.ప్రేమలతను గాజువాక బార్ అసోసియేషన్ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. కోర్టు కాంప్లెక్స్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమెను సత్కరించి, జ్ఞాపిక అందజేశారు. కేసుల పరిష్కారంలో ఆమె కృషిని న్యాయవాదులు కొనియాడారు. కార్యక్రమంలో 13వ అదనపు జిల్లా జడ్జి జి.షణ్ముఖరావు, న్యాయమూర్తులు ఇ.రాజేంద్రబాబు, వి.పావని, అసోసియేషన్ ప్రతినిధులు బి.ప్రభాకరరావు, టి.పుల్లయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుల సంక్షేమానికి కృషి

పెదగంట్యాడ: కల్లు గీత కార్మికుల సంక్షేమానికి వైఎస్సార్ సీపీ కట్టుబడి ఉందని గాజువాక నియోజకవర్గం వైఎస్సార్ సీపీ అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ సతీమణి హిమగౌరి అన్నారు. 76వ వార్డు నడుపూరులోని ఉక్కు కళావేదికలో వైఎస్సార్‌సీపీ 76వ వార్డు నాయకుడు దొడ్డి రమణ ఆధ్వర్యంలో కల్లు గీత కార్మికులతో మంగళవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గీత కార్మికులు తమ సమస్యలను తెలిపారు. నియోజకవర్గంలోని 16 గ్రామాల్లో 1600 కల్లు గీత కార్మిక కుటుంబాలు ఉన్నాయని, అయితే పరిశ్రమ లు ఎక్కువగా రావడంతో తామంతా ఉపాధి కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన ఆమె మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని గెలిపిస్తే గీత కార్మికులకు ఉపాధి కల్పించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు.